మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

NAMASTE TELANGANA

శుక్రవారం FRIDAY | 10.11.2023 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 10+10+4+16/12 Pages: 10+10+4+16/12 | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 156 వెల (Price) రూ.6.50 | PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD www.ntnews.com /ntdailyonline

ఇది ఎన్నికల సమరమా? లేక జైత్రయాత్రనా? నామినేషన్ల పర్వమా? లేక విజయోత్సవ సభలా? గురువారం ఏకాదశి కావడంతో రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ అభ్యర్థులు అనేకమంది నామినేషన్లు దాఖలు చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థులకు మద్దతుగా జనం పెద్దఎత్తున తరలివచ్చారు. గురువారం నాటి నామినేషన్ల ఘట్టాన్ని చూస్తే 3వ తేదీ ముందే వచ్చినట్టనిపించింది. బీఆర్ఎస్ ర్యాలీలను చూస్తే.. విజయం ఖరారైనట్టుగా కనిపించింది. సారు కాలిడిన కామారెడ్డిలో నియోజకవర్గ ఓటర్లంతా ఇక్కడే ఉన్నారా అన్నట్టుగా ప్రజాఆశీర్వాద సభలో జనసందోహం కనిపించింది.

కాంగ్రెస్ నేత రేవంత్ సొంతగడ్డ కొడంగల్‌లో కేటీఆర్ రోడ్‌షోలో జనం విరగబడ్డారు. పల్లె పల్లెనుంచి తరలివచ్చిన ప్రజలు మేడలు, మిద్దెలెక్కి మరీ కేటీఆర్ ప్రసంగాన్ని విన్నారు. ప్రతి మాటకు ప్రతిస్పందించారు. గత ఎన్నికల్లో సోషల్ మీడియా మాయతో గెలిచిన బీజేపీ అభ్యర్థి రఘునందన్ పోటీ చేస్తున్న దుబ్బాకలో.. ఈసారి కొత్త ప్రభాకర్‌రెడ్డికి బలమైన ప్రజామద్దతు వ్యక్తమైంది. ప్రభాకర్‌రెడ్డి ఒక్కరోజు కూడా ప్రచారం చేయకున్నా నామినేషన్ ర్యాలీకి బజారుల్లో పట్టనంతగా జనం తరలివచ్చారు.

ఒకవైపు విపక్ష పార్టీలు అభ్యర్థుల ఖరారులో ఇంకా ఆపసోపాలు పడుతుంటే.. బీఆర్ఎస్ మాత్రం నామినేషన్లకు ముందే ప్రచారఘట్టాన్ని తుదిదశకు చేర్చింది. మంత్రులు కేటీఆర్, హరీశ్, నిరంజన్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్‌గౌడ్‌తోపాటు పలువురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. హైదరాబాద్‌లో మంత్రి తలసాని నామినేషన్‌కు ప్రజలు భారీగా తరలివచ్చారు. షకీల్‌కు మద్దతుగా వచ్చిన జనంతో బోధన్ పట్టణమంతా ట్రాఫిక్ స్తంభించింది. మునుగోడు, పటాన్‌చెరు, జగిత్యాల.. అంతటా అదే దృశ్యం. జనమే జనం! ప్రభంజనం!

• కొడంగల్.. కాంగ్రెస్‌పై కేటీఆర్ యుద్ధభేరి



కొడంగల్‌లో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ నిర్వహించిన రోడ్‌షోకు జనం పోటెత్తారు. ఇసుకేస్తే రాలనంతగా వచ్చిన జనం మధ్య నిలబడి కేటీఆర్ 'జై తెలంగాణ.. జై బీఆర్ఎస్' అని నినదిస్తుంటే.. పిడికిలెత్తి గొంతుకలుపుతున్న ప్రజలు.

• దుబ్బాక.. బీజేపీపై హరీశ్ రణన్నినాదం




ఇటీవల కత్తిపోట్లకు గురైన బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి ప్రజలనుంచి విశేషంగా మద్దతు లభిస్తున్నది. గురువారం దుబ్బాకలో ఆయన నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీకి పెద్దఎత్తున తరలివచ్చి, మంత్రి హరీశ్‌రావు ప్రసంగాన్ని ఆసక్తిగా వింటున్న ప్రజానీకం.

## జనంలో ఉండే ఎమ్మెల్యే కావాలా?
# జైలుకెళ్లే దొంగా?

### కేసీఆర్ తెలంగాణపై మోదీ, రాహుల్ దండయాత్ర
### ఒక్కడిని కొట్టేందుకు అందరూ ఒక్కటవుతున్నరు!

- 50 లక్షలతో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్
- 20 ఏండ్ల కింద సున్నాలేసినోడికి వేలకోట్లు ఎక్కడివి?
- రేవంత్ పైసల్ని నమ్ముకున్నడు.. లీడర్లను కొంటున్నడు
- ఓటువేసే ముందు ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి
- వాళ్లు ఢిల్లీకి గులాములు, వెన్నెముక లేని బానిసలు
- తెలంగాణ గొంతు పిసికేందుకు ఒక్కటై వస్తున్నరు
- కర్ణాటకలో కాంగ్రెస్ వచ్చింది.. కరెంట్ పోయింది
- ఆ పార్టీ నైజం తెలిసి.. జనం చెంపలేసుకుంటున్నరు
- కాంగ్రెస్, బీజేపీపై విరుచుకుపడిన మంత్రి కేటీఆర్
- కొడంగల్ రోడ్‌షోలో బ్రహ్మరథం పట్టిన ప్రజలు

కరెంటు కావాల్నా..
కాంగ్రెస్ కావాల్నా?
రైతుబంధు కావాల్నా..
రాబందు కావాల్నా?
నీళ్లు కావాల్నా..
కన్నీళ్లు కావాల్నా?
స్కీములు కావాల్నా..
స్కాములు కావాల్నా?
జనంలో ఉండే
ఎమ్మెల్యే కావాల్నా?
జైలుకుపోయే
ఎమ్మెల్యే కావాల్నా?
ప్రజలే తేల్చుకోవాలి
- మంత్రి కేటీఆర్

వికారాబాద్, నవంబర్ 9, (నమస్తే తెలంగాణ): జనంలో ఉండే ఎమ్మెల్యే కావాలా? జైలుకెళ్లే దొంగ కావాలా.. నీళ్లు కావాలా? కన్నీళ్లు కావాలా? కేసీఆర్ పెట్టిన స్కీములు కావాలా? లేక కాంగ్రెస్ స్కాములు కావాలా.. ఆలోచించుకోవాలని రైతులు, ప్రజలకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా మంత్రి కేటీఆర్ గురువారం తాను పోటీచేస్తున్న సిరిసిల్లలో నిరాడంబరంగా నామినేషన్ వేశారు. అనంతరం ఆర్మూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి జీవన్‌రెడ్డి నామినేషన్ కార్యక్రమంలో అతిథిగా పాల్గొన్నారు. ఆ తరువాత కొడంగల్‌లో బీఆర్ఎస్ › 4వ పేజీలో



### కార్యకర్తలను తన్నిన రేవంత్

› 4 తెలంగాణ బిడ్డలపై తరచూ దురహంకారాన్ని ప్రదర్శించే పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మరోసారి రెచ్చిపోయారు. గురువారం పాలకుర్తి సభకు వచ్చిన సొంత పార్టీ కార్యకర్తలను బూటుకాళ్లతో తన్నారు. బూతులు తిడుతూ.. వాళ్లను తొక్కుకుంటూ వెళ్లారు.

### కేటీఆర్‌కు త్రుటిలో తప్పిన ప్రమాదం › 4

- సడన్ బ్రేక్ వేయడంతో విరిగిన బస్సు రెయిలింగ్
- కిందికి ఒరిగిన కేటీఆర్, జీవన్‌రెడ్డి, సురేశ్‌రెడ్డి
- నేలపై పడిన ఎంపీ సురేశ్‌రెడ్డికి స్వల్ప గాయాలు
- గాయాలను సైతం లెక్కచేయకుండా కొడంగల్‌లో ప్రచారానికి వెళ్లిన మంత్రి కే తారకరామారావు

## కాంగ్రెస్ చెప్తున్నట్టు కరెంటు
# 3 గంటలు చాలా?



### అంబులెన్స్‌లో వచ్చి నామినేషన్

› 6 ఇటీవల ఎన్నికల ప్రచారంలో కత్తిపోట్లకు గురైన దుబ్బాక బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డి గురువారం నామినేషన్ దాఖలు చేశారు. హైదరాబాద్‌లో చికిత్స పొందుతున్న ఆయన అంబులెన్స్‌లో వచ్చి .. మంత్రి హరీశ్ తోడురాగా నామినేషన్ వేశారు.

### హస్తానికి అధికారమిస్తే తెలంగాణ అంధకారం
### నమ్మి మోసపోతే రాష్ట్రం కుక్కలు చింపిన విస్తరే

పుట్టిన బిడ్డ తల్లి చేతుల్లో ఉంటే ఎంత సురక్షితంగా ఉంటుందో.. ఇప్పుడిప్పుడే ఎదుగుతున్న రాష్ట్రం సీఎం కేసీఆర్ చేతుల్లో ఉంటేనే బాగుంటుంది. తెలంగాణ తెచ్చిన ఆయన చేతుల్లో పదిలంగా ఉంటుంది.
-మంత్రి హరీశ్

- టికెట్లను అగ్రాస్ పాట లెక్క అమ్ముకున్నరు
- ఎన్నికలు కాంగనే ఢిల్లీ నేతలందరూ మాయం
- బీజేపీ, కాంగ్రెస్ మాయమాటలకు మోసపోవద్దు
- ముఖ్యమంత్రి కేసీఆర్ గెలుపు ఖాయమైంది
- అన్ని సర్వేలదీ ఒకేమాట.. బీఆర్ఎస్‌దే హ్యాట్రిక్
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రతి గడపకు వివరించాలి
- దుబ్బాకలో ప్రభాకర్‌రెడ్డికి 50 వేల మెజార్టీ రావాలి
- ప్రతి కార్యకర్త కథానాయకుడు కావాలి: హరీశ్
- గజ్వేల్, దుబ్బాక, మెదక్ రోడ్‌షోల్లో జనప్రభంజనం

సిద్దిపేట/మెదక్/దుబ్బాక/ నవంబర్ 9 (నమస్తే తెలంగాణ): తాము అధికారంలోకి వస్తే వ్యవసాయానికి మూడు గంటలు మాత్రమే కరెంటు ఇస్తామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని, అది సరిపోతుందా? అని మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. ఖర్మకాలి కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రాష్ట్రం అంధకారమవుతుందని హెచ్చరించారు. గురువారం సిద్దిపేటలో ఆయన నామినేషన్ దాఖలు చేశారు. అంతకుముందు గజ్వేల్‌లో సీఎం కేసీఆర్ నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం దుబ్బాకలో కొత్త ప్రభాకర్‌రెడ్డి, మెదక్‌లో పద్మాదేవేందర్‌రెడ్డి నామినేషన్ల కార్యక్రమాల్లోనూ పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. సీఎం › 6వ పేజీలో

### పండుగలా బీఆర్ఎస్ నామినేషన్లు › 6

- 109 మంది అభ్యర్థుల నామినేషన్
- సిరిసిల్లలో కేటీఆర్, సిద్దిపేటలో హరీశ్
- పలువురు మంత్రుల నామినేషన్ దాఖలు
- బైక్ ర్యాలీలు, భారీ బహిరంగ సభలు



# రేవంతే ద్రోహి

‘ఓటుకు నోటు’లో పట్టుబడిన దొంగ
అడ్డంగా దొరకడం రాష్ట్రమంతా చూసింది
ఇప్పుడు నీతులు చెప్తున్నడు: ఎర్రబెల్లి

పాలకుర్తి రూరల్, నవంబర్ 9: ఓటుకు నోటు కేసులో డబ్బు సూట్‌కేసుతో అడ్డంగా దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి అని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. అడ్డంగా దొరికిపోయి, ఇప్పుడు నీతులు చెప్తూ.. ఇతరులపై నిందలేస్తున్నాడని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డిని ఓటుతో తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గురువారం పాలకుర్తిలో మీడియాతో మాట్లాడారు. రేవంత్ బ్రోకర్, జోకర్ అని, ఆయన బ్లాక్‌మెయిల్ చరిత్ర తెలంగాణ › 4వ పేజీలో

# రాచకొండ జోలికొస్తే రణరంగమే!

## టీపీసీసీ అధ్యక్షుడి వ్యాఖ్యలపై భగ్గుమన్న రాచకొండ గిరిజనం



- దశాబ్దమున్నర కిందటే ఫీల్డ్ ఫైరింగ్ రేంజ్ చిచ్చుపెట్టిన కాంగ్రెస్
- ఉద్యమంతో అప్పటి సర్కారు మెడలువంచిన రాచకొండ బిడ్డలు
- ల్యాండ్‌పూలింగ్‌తో 50వేల ఎకరాలు సేకరిస్తానన్న రేవంత్
- అక్కడున్నదే 35 వేల ఎకరాలు.. గజం భూమినీ వదులుకోం

**రేవంత్‌ను తరుముతామని గిరిజనుల హెచ్చరిక**

ఇబ్రహీంపట్నం/యాదాద్రి భువనగిరి, నవంబర్ 9: రాచకొండ భూముల జోలికొచ్చిన కాంగ్రెస్ పార్టీకి గతంలో కర్రుకాల్చి వాతపెట్టిన జనం ఈసారి తీవ్ర హెచ్చరికలు జారీ చేస్తున్నారు. తమ భూముల వంకచూస్తే రణరంగమేనని హెచ్చరిస్తున్నారు. ఫైరింగ్ రేంజ్ ఏర్పాటుపై 15 ఏండ్ల కిందటే కదంతొక్కిన రాచకొండ బిడ్డలు.. మరోమారు ఉద్యమ శంఖారావాన్ని పూరిస్తామని చెప్తున్నారు. తాము అధికారంలోకి వస్తే రాచకొండ ప్రాంతంలో 50 వేల ఎకరాలను ల్యాండ్‌పూలింగ్ విధానంలో సేకరిస్తామన్న పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలపై రాచకొండ భగ్గుమన్నది. తమ భూముల జోలికొస్తే సహించబోమని తేల్చిచెప్పింది. హైదరాబాద్‌కు అతి సమీపంలో యాదాద్రి-భువనగిరి, రంగారెడ్డి జిల్లాల సరిహద్దులో విస్తరించి ఉన్న రాచకొండ › 4వ పేజీలో



# బీఆర్ఎస్ ర్యాలీపై కాంగ్రెస్ రాళ్లదాడి

- నామినేషన్ల సందర్భంగా ఇబ్రహీంపట్నంలో ఘటన › 6
- 36మంది బీఆర్ఎస్ కార్యకర్తలు, నలుగురు పోలీసులకు గాయాలు
- బాధ్యులపై చర్యలు తప్పవని రాచకొండ సీపీ చౌహాన్ హెచ్చరిక

### ప్రజాప్రతినిధులపై కేసుల విచారణకు ప్రత్యేక బెంచ్‌లు › 7

అత్యవసరమైతే తప్ప విచారణ వాయిదా వేయొద్దు
హైకోర్టులు, ప్రత్యేక కోర్టులకు సుప్రీంకోర్టు ఆదేశం